ఈనాడు
ఏప్రిల్ 11, 2021



హాకీ సెంటర్ ప్రారంభోత్సవంలో డాక్టర్ నరిందర్ ధృవ్ బత్రా తదితరులు

# హాకీ పోటీలో విజేత 'ఐసీఎఫ్'

**వడపళని, న్యూస్‌టుడే:** పెరంబూరులోని ఐసీఎఫ్ బృందం హాకీ పోటీలో విజయాన్ని సాధించింది. శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్)లో 'ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ అండ్ ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్' ఆధ్వర్యంలో 'సీఎస్ఎస్ పెర్ఫార్మెన్స్ హాకీ సెంటర్' కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ఛాలెంజర్స్' బృందంతో ఐసీఎఫ్ జట్టు తలపడింది. పోటీలో ఐసీఎఫ్ విజయాన్ని సాధించి 'ఎన్పీవీ రామస్వామి ఉడయార్ హాకీ కప్'ను కైవసం చేసుకుందని శ్రీరామచంద్ర నిర్వాహకులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విజేత జట్టుకు ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ అండ్ ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నరిందర్ ధృవ్ బత్రా రూ. లక్ష, రన్నర్స్‌కు రూ. 50 వేల నగదు బహుమతి అందించారు. తమిళనాడు ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఐషరి కె. గణేశ్, కులపతి వీఆర్ వెంకటాచలం, ప్రొ ఛాన్సులర్ ఆర్వీ సెంగుట్టువన్, సీఎస్ఎస్ హాకీ కేంద్ర డైరెక్టర్లు డాక్టర్ ఎస్. ఆర్ముగం, వి. భాస్కరన్ తదితరులు హాజరయ్యారు.




విజేతకు నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం